తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
సోమవారం
16 ఫిబ్రవరి 2026
పేజీలు : 8
Follow :





# శివనామస్మరణ తో మారుమోగిన వేములవాడ

## ○ భక్తులతో రద్దీగా మారిన వేములవాడ

**వేములవాడ, ఫిబ్రవరి 15 (జనంసాక్షి):**
శివనామస్మరణతో మారుమోగిన వేములవాడ భీమన్న ఆలయం.వేములవాడ క్షేత్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు భారీగా తరలివచ్చారు. శనివారం అర్ధరాత్రి 12 గంటల నుండి ఆదివారం మధ్యాహ్నం వరకు మొత్తం 70,189 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారనీ అధికారులు తెలిపారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు ముందస్తుగా విస్తృత ఏర్పాట్లు చేయడంతో దర్శనాలు ఎటువంటి అంతరాయం లేకుండా సాఫీగా సాగాయి. ఇతర రాష్ట్రాలతో పాటు, పరిసర ప్రాంతాల నుండి ఇతర జిల్లాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ప్రాంగణమంతా శివనామస్మరణతో మారుమోగింది.



భక్తులకు క్యూలైన్లలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన వసతులు కల్పించి అధికారులు పర్యవేక్షించారు. పోలీసుల భారీ బందోబస్తు మధ్య భక్తులు భీమన్న ను దర్శించుకున్నారు. ఇలాంటి ఆలోచన చేయ సంఘటన జరగకుండా అధికారులు చర్యలు చేపట్టారు.

## జాతర ఏర్పాట్లు ఎలా ఉన్నాయి..?

### భక్తులతో ముచ్చటించి, సౌకర్యాలపై స్పందన తెలుసుకున్న ఇంచార్జి కలెక్టర్

**వేములవాడ, ఫిబ్రవరి 15 (జనం సాక్షి)**
వేములవాడ భీమన్న ఆలయంలో 3 రోజుల పాటు జరిగే మహాశివరాత్రి జాతర ఘనంగా కొనసాగుతోంది.మహాశివరాత్రి జాతర సందర్భంగా వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తుల మధ్యకు వెళ్లిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, యంత్రాంగం చేసిన ఏర్పాట్లపై భక్తుల స్పందనను నేరుగా తెలుసుకున్నారు.దర్శనానికి వచ్చిన భక్తులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ, ప్రభుత్వ యంత్రాంగం కల్పించిన సౌకర్యాలు భక్తులకు ఎంతవరకు ఉపయుక్తంగా ఉన్నాయో ఆరా తీశారు.పారిశుద్ధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరా, క్యూ లైన్లలో ఏర్పాటు చేసిన సౌకర్యాలు, భక్తుల సౌకర్యార్థం చేపట్టిన ఇతర చర్యలపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సంబంధిత అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు.ఈ సందర్భంగా దర్శన క్యూ లైన్ వైపు వెళ్తున్న మహిళలతో కాసేపు ఆత్మీయంగా సంభాషించారు."జాతర ఏర్పాట్లు ఎలా ఉన్నాయి? ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా?" అంటూ ఇంచార్జి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. భక్తులు స్పందిస్తూ, ఆలయ యంత్రాంగం చేసిన ఏర్పాట్లు బాగున్నాయని, సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు.



## త్రిలింగ రాజరాజేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు..

**గోదావరిఖని, జనంసాక్షి :**
మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కార్పొరేషన్ పరిధి 6వ డివిజన్ జనగామ గ్రామంలోని త్రిలింగ రాజరాజేశ్వరస్వామి దేవస్థానంలో ఆదివారం ప్రాతఃకాల అభిషేకం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ పవిత్ర కార్యక్రమంలో సంతోష్‌రావు అంబటి- అర్చన దంపతులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.మహాశివరాత్రి సందర్భంగా ఆలయంలో వేదమంత్రోచ్చారణల మధ్య జరిగిన అభిషేకం,అర్చనలు భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తాయి.ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొని శివనామస్మరణతో ఆలయ ప్రాంగణాన్ని భక్తిరసమయం చేశారు.



# దర్శనానికి బారులు తీరిన భక్తులు



**చొప్పదండి, ఫిబ్రవరి 15 (జనం సాక్షి):** చొప్పదండి మండలంలో శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని గ్రామాలలో ఉన్న దేవాలయాలలో శివరాత్రి పురస్కరించుకొని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురస్కరించుకొని తెల్లవారుజాము నుండే భక్తులు అధిక సంఖ్యలో వచ్చి శివకేశవ స్వాములకు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. మధ్యాహ్నం నిర్వహించిన కళ్యాణ మహోత్సవ వేడుకలు వేద పండితుల మంత్రోచ్ఛరణ మధ్య ఘనంగా నిర్వహించారు. శివరాత్రి పండగను పురస్కరించుకొని ఆలయంలో వారం రోజులపాటు నిర్వహించే జాతర మహోత్సవ వేడుకలలో భాగంగా ఆదివారం సాయంత్రం రథోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. శివ కేశవ స్వాములను సిఐ ప్రదీప్ కుమార్, ఎస్ఐ నరేష్ రెడ్డి లు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో రావడంతో నిర్వహణలో వివేకానంద యువజన సంఘం సభ్యులు కొంత ఇబ్బందులు ఎదుర్కోవాల్సి రావడంతో భక్తులు దర్శనానికి బారులు తీరారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు వివేకానంద యువజన యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం



**రుద్రంగి ఫిబ్రవరి 15 (జనం సాక్షి)** రుద్రంగి మండల కేంద్రంలో ని శ్రీ బుగ్గ రాజా రాజేశ్వర స్వామి వారి కళ్యాణ మహో త్సవం అంగరంగ వైభవ ంగా ఆలయ కమిటీ ఆధ్వ ర్యంలో ఆదివారం మహాశి వరాత్రి సందర్భ ంగా నిర్వహించారు. ఈ సందంర్భ ంగా అర్చకులు వేద మంత్రో చ్ఛరణచే స్వామివారి కళ్యాణం నిర్వహించారు. అలాగే సోమవారం స్వామివారి సన్నిధిలో పెద్ద ఎత్తున జాతర మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ పల్లికొండ రెడ్డి ప్రధాన కార్యదర్శి సుర యాదయ్య లు తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు మహా అన్నదాన ప్రసాదాన్ని అందిస్తున్నట్లు వారు తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల న్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఎంసీ చైర్మన్ చేయగల తిరుపతి, గ్రామ సర్పంచ్ గండి నారాయణ, వార్డు సభ్యులు నాయకులు హాజరై స్వామివారిని దర్శించుకొని కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.

## వడ్డాపల్లిలో ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు



**ఎడపల్లి, ఫిబ్రవరి 15 ( జనంసాక్షి ) :** బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 287 జయంతి వేడుకలను ఎడపల్లి మండలం వడ్డాపల్లిలో ఘనంగా నిర్వహించారు. బంజారాలలో చైతన్యం నింపడంతో పాటు, ఆధ్యాత్మిక చింతనను నెలకొల్పడం, హింస, మత్తు, ధూమపానం వంటి వాటికి దూరంగా ఉండాలని అవగాహన కల్పించిన మహనీయులు సంత్ సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు. ఈ మేరకు గ్రామంలోని సేవాలాల్ మందిరం వద్ద బోగ్ బండార్ కార్యక్రమం మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దమనుషులు సర్పంచ్ కే సత్యం, ఉప సర్పంచ్, నాయక్ కారోబార్లు, బంజారా సేవా సంఘం మండల అధ్యక్షులు గంగాధర్, ఆలయ చైర్మన్ నరేందర్, సంతోష్ నాయక్, రాములు, భీమ్లా నాయక్, గోవింద్, బాబు నాయక్ మాజీ సర్పంచ్ మెగావత్ సరిదాస్ తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అల్పాహార వితరణ



**మంథని, (జనంసాక్షి) :** మహాశివరాత్రి పురస్కరించుకొని మంథని బస్ డిపో సమీపంలో పవిత్ర గోదావరి నదికి వెళ్లే భక్తుల కోసం రాష్ట్ర ఐటీ పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆశీస్సులతో మంథని పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు 10వ వార్డు కౌన్సిలర్ పెంటరి రాజు, పెరుగు తేజ,మారుతి గౌడ్ వారి బృందం అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మండల అధ్యక్షులు ఆయిలి ప్రసాద్, కౌన్సిలర్లు ఓడ్నాల శ్రీనివాస్, ముస్కుల సహిందర్ రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ కొత్త శ్రీనివాస్ ఆర్టిఏ జిల్లా మెంబర్ మంథని సురేష్, ఇతర నాయకులు మాట్లాడుతూ.. ముందుగా మంథని నియోజకవర్గ ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ యూత్ అధ్యక్షులు పెంటరి రాజు మరియు వారి బృందం గత మూడు సంవత్సరాల నుండి అల్పాహార వితరణ చేయడం జరుగుతుందని వారిని అభినందించారు.ఆ పరమశివుని ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని అందరు సుఖసంతోషాలతో పాడి పంటలతో అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని ఆ భగవంతుణ్ని కోరారు. మంత్రి శ్రీధర్ బాబు మంథని ప్రాంతాన్ని అభివృద్ధి తీసుకురావడానికి వారు ఎంతో కృషి చేస్తున్నారని వారికి ఆ పరమశివుని ఆశీస్సులు ఎప్పటికీ ఉండాలని అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధిని చూసి మున్సిపల్ ఎన్నికల్లో 13 సీట్లగాను 11 మంది సభ్యులను గెలిపించి ఈ ప్రాంత అభివృద్ధి ప్రదాతకు బహుమతి ఇవ్వడం జరిగింది. రానున్న ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికల్లో కూడా ఇదేవిధంగా ప్రజలు వారందరి నా ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, పట్టణ యూత్ కాంగ్రెస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# బొంతుపల్లి కార్యదర్శికి రాష్ట్ర సమాచార కమిషన్ నోటీస్

### ఫిర్యాదారులుచదువు జితేందర్ రెడ్డి



వీణవంక ఫిబ్రవరి 15 (జనం సాక్షి) వీణవంక మండలంలోని బొంతుపల్లి పిఐఓ పంచాయితీ కార్యదర్శి కి తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ వద్ద హాజరుకావాలని ఇటీవల నోటీసు జారీ చేసింది.గ్రామానికి చెందిన చదువు జితేందర్ రెడ్డి స.హ.చట?టం 2005 సెక్షన్ 6(1) ప్రకారం గ్రామపంచాయితీలో ఆరు అంశాలపై1 9ఆగ స్టు2025 రోజున పిఐఓ కు దరఖాస్తు చేయగా,సెప్టెంబర్ 16న సంబదిత అధికారి 134పేజీల జిరాక్సు కొరకు 268 రూపాయలు చెల్లించగలరని నోటీస్ ఇవ్వగా 01అక్టోబర్ 2025 రోజున చాలన్ రూపంలో చెల్లించడం జరిగింది ఐనా, ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడం వలన 06నవంబర్ 2025 రోజున,రాష్ట్ర సమాచార అధికారి కి సమాచారం ఉండికూడా ఉదేశ్య పూర్వకంగా ఇవ్వలేదని పిర్యాదు చేయడం జరిగింది.అట్టి ఫిర్యాదు పై స్పందించిన రాష్ట్ర సమాచార కమిషన్ ముందు ఈనెల17న హాజరు కావాలని పంచాయతీ కార్యదర్శి కి నోటీస్ జారీ చేశారు.పిఐఓలు పై అ ధికారుల మౌకిక ఆదేశాలను దృష్టిలో ఉంచుకుని తగిన సమాచారం ఇవ్వడం లేదని తద్వారా పిఐ ఓలు రాష్ట్ర సమాచార అధికారులకు సమాధానం చెప్పుకోవాల్సిన పరిస్థితులు వస్తున్నాయని పిర్యాదు దారైన చదువు జితేందర్ రెడ్డి అన్నారు.

# పులి బాబోయ్ పులి

**ముస్తాబాద్ ఫిబ్రవరి 15 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండలం తెర్లుమద్ది గ్రామ ప్రజలకు తెలియజేయడం ఏమనగా. సిద్దిపేట జిల్లా విట్టలాపూర్ గుర్రాలగొంది అడవి ప్రాంతంలో పెద్దపులి సంచరిస్తున్నట్టు సమాచారం. ఏ క్షణంలో ఎటైనా సంచరించే అవకాశం ఉంటుంది ఈ సందర్భంగా బైతి నవీన్ మాట్లాడుతూ తెర్లుమద్ది గ్రామ గొర్రెల కపారులు అడవి ప్రాంతానికి వెళ్లకండి పాడి రైతులు అడవి ప్రాంతంలో వున్నా పశువులను గ్రామంల్లోకి కొట్టుకచ్చుకోండి పులి పాదగుర్తులు ఆనవాళ్లు వున్నా దయచేసి సమాచారం అందించండి ఈ సమాచారం మండల అటవీ శాఖనుండి అధికారికంగా వచ్చింది. మన గ్రామానికి పులి వచ్చే అవకాశం ఉందా అని సమాచారం ఇవ్వడం జరిగింది. పులి ఆనవాళ్లు కనబడితే వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు



# ఘనంగా మహాశివరాత్రి వేడుకలు



**ముస్తాబాద్ ఫిబ్రవరి 15( జనం సాక్షి)**జంగమయ్య శివాలయ మఠం చంద్రమౌళి పంతులు కమిటీ పాలకవర్గం సభ్యులు ఆధ్వర్యంలో

ముస్తాబాద్ మండల లో మహాశివరాత్రి పర్వదిన వేడుకలు ముస్తాబాద్ పూర్వం పాతూరు అనే పిలువబడ్డ జంగమయ్య పురాతన శివాలయం దాదాపు 100 సంవత్సరాల క్రితం ఏర్పడ్డ శివాలయం గ్రామంలో అప్పటి కాలంలో ఒకే ఒక గుడి జంగమయ్య గుడి అని పేరుగాంచిన శివుని గుడి. అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఆదివారం తెల్లవారుజామున నుండి పట్టణంలోని శివాలయంలో మహాశివుడికి అభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు వేద మంత్రోచ్ఛరణల మధ్య ఘనంగా నిర్వహించారు. మహాశివుడి దర్శనం కోసం భక్తులు తెల్లవారుజాము నుండి బారులు తీరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో గత వారం రోజుల నుండి స్థానిక సర్పంచ్ మట్ట వెంకటేశ్వర రెడ్డి. దగ్గరుండి ఆలయ చుట్టుపక్కల ప్రదేశాల్లో పరిశుభ్రత పాటిస్తూ నీటి వసతి సౌకర్యాలు కూడా ఏర్పాటు చేశారు. ప్రజలకు ఎక్కడ ఇబ్బందులు కలగకుండా చూసుకుంటున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ కొండ యాదగిరి, కమిటీ సభ్యులు అవధూతల బాల శేఖర్, రమేష్ గుప్తా, మింగని భాను, మట్ట రమణారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## పరిషత్ ఎన్నికలకు.. పరీక్షల గండం




**మంథని, (జనంసాక్షి) :** తెలంగాణలో ఫిబ్రవరి 25వ తేదీ నుండి ఇంటర్ పరీక్షలు, మార్చి 14వ తేదీ నుండి టెన్త్ పరీక్షలు జరగనున్నాయి. కానీ మార్చి నెలాఖరు లోపు పరిషత్ ఎన్నికలు పూర్తి అవ్వకపోతే 15వ ఆర్థిక సంఘం నుండి రావాల్సిన రూ.498 కోట్లు ఆగిపోతాయిదీంతో పరిషత్ ఎన్నికల షెడ్యూల్ రూపొందించడం తలనొప్పిగా మారింది. పరీక్షలు మొదలు అవ్వకముందే అంటే ఫిబ్రవరి 25వ తేదీకి ముందే పరిషత్ ఎన్నికలు నిర్వహించే ఆలోచనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం..!.

# గీత వృత్తి రక్షణకై బడ్జెట్లో 5 వేల కోట్లు కేటాయించాలి-వెంకట్ గౌడ్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15 (జనం సాక్షి)గీత వృత్తి రక్షణకై బడ్జెట్ లో 5 వెల కోట్లు కేటాయించాలని కోరుతూ ఫిబ్రవరి 17న ఇందిరాపార్క్ వద్ద గీత కార్మికుల నిరాహార దీక్షను జయప్రదం చేయండికల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వెంకట్ గౌడ్ పిలుపునిచ్చారు.కల్లు గీత వృత్తి రక్షణకై రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే 2026-27 బడ్జెట్ లో గీత కార్మికుల సంక్షేమానికి 5000 కోట్లు కేటాయించాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 17న ఇందిరా పార్క్ వద్ద నిరాహారదీక్ష చేస్తున్నామని దీనికి జిల్లాలో గీత కార్మికులు తరలి రావాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సైదగౌని వెంకట్ గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం కామారెడ్డి లో జరిగిన జిల్లా కమిటీ సమావేశం అనంతరం కరపత్రాలు ఆవిష్కరణ చేయడం జరిగింది అనంతరంఆయన మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్లో గీత కార్మికులకు ప్రతిసారి అన్యాయమే జరుగుతుందన్నారు. గత సంవత్సరం బడ్జెట్లో 70 కోట్లు మాత్రమే కేటాయించారు అవి కూడా డబ్బులు లేవనే పేరుతో విడుదల చేయలేదు. కేవలం 17 కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు చెబుతున్నారు. ఈ సంవత్సరం ప్రవేశపెట్టబోయే బడ్జెట్లో నైనా 5 వేల కోట్లు కేటాయించి గీత కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు గీత కార్మికులకు అనేక హామీలు ఇచ్చింది. పెన్షన్ 2 వేల నుండి 4 వేలకు పెంచుతామని, ఎక్స్గ్రేషియా 10 లక్షలకు పెంచుతామని అదికూడా నెల రోజుల లోపే ఇస్తామని చెప్పారు.ఇది పెంచక పోగా ఇవ్వాల్సిన ఎక్స్గ్రేషియా డబ్బులు కూడా రెండు సంవత్సరాల నుండి ఇవ్వడం లేదు.850 మందికి 14 కోట్లు ఇవ్వాల్సి ఉంది.ఈ విషయమై స్వయంగా ముఖ్యమంత్రి కి మరియు అనేకసార్లు అధికారులకు, మంత్రుల దృష్టికి తీసుకుపోయాము. 2025 జూలై 14వ తేదీన అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు బాధితులతో నిరాహార దీక్షలు చేశాము.2025 నవంబర్ 28వ తేదీన వేలాది మంది గీత కార్మికులతో సూర్యాపేటలో గీతన్నల రణభేరి నిర్వహించాం అయినా ఇప్పటివరకు ఇవ్వలేదన్నారు. ప్రభుత్వంపై మరింత ఒత్తిడి చేసి హక్కులు సాధించేందుకు రాష్ట్ర కార్యవర్గం హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద నిరాహార దీక్షకు పూనుకుందని ఈ కార్యక్రమంలో గీత కార్మికులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వెంకట్ గౌడ్ జిల్లా కార్యదర్శి రాజా గౌడ్, ఉపాధ్యక్షులు శంకర్ గౌడ్, రవీందర్ రాజా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 287వ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

## భోగ్ భండార్ కార్యక్రమం ఘనంగా నిర్వహణ



మల్లాపూర్ ఫిబ్రవరి 15(జనంసాక్షి) : బంజారా సమాజ ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు ఆదివారం రోజున సిర్పూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. సంత్ సేవాలాల్ మహారాజ్ బోధించిన మార్గం ప్రతి ఒక్కరూ అనుసరించాల్సినదని పేర్కొన్నారు. యువత మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండి, ఆరోగ్యవంతమైన మరియు సురక్షితమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజ అభివృద్ధి కోసం పాడి పశువుల పెంపకాన్ని ప్రోత్సహించాలన్నారు. వేడుకల్లో మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని భజనలు, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమం బంజారా సమాజ ఐక్యతకు నిదర్శనంగా నిలిచింది.ఇట్టి కార్యక్రమంలో పూజారి బాదవత్ శేఖర్, మాజీ సర్పంచ్ భూక్యా గోవింద్ శ్రీనివాస్,నాగార్జున,బాపు రెడ్డి,అనిల్, భూక్యా సుమన్, తదితరులు పాల్గొన్నారు.

# హరినామస్మరణతో మారు మ్రోగిన శివాలయాలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15 (జనం సాక్షి)శివరాత్రి సందర్భంగా ఆదివారం జిల్లాలోని ప్రధాన శివాలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. ఈ సందర్భంగా భక్తులు ఉదయాన్నే లేచి కల్లాపి చల్లుకొని నూతన వస్త్రాలు ధరించి ప్రధాన శివాలయాలకు వెళ్లి టెంకాయలు కొట్టి ముక్కులు తీర్చుకున్నారు. అంతేకాకుండా శివుని దర్శనం కోసం క్యూ లైన్ లో నిలబడి శివుని దర్శనం చేసుకొని తమ మనసులో ఉన్న కోరికలు తీర్చమని కోరుకున్నారు. కామారెడ్డికి ఆనుకొని 18 కిలోమీటర్ల దూరంలో ఉన్న రామారెడ్డి మండలం మద్దికుంట గ్రామంలో ఉన్న శ్రీ బుగ్గ రామలింగేశ్వర ఆలయం వద్దకు భక్తులు అధికంగా వెళ్లి దర్శనం చేసుకున్నారు. అంతేకాకుండా ఇక్కడ ఏర్పాటుచేసిన అగ్ని గుండాలు రథోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. భక్తులు రతాన్ని లాగడంలో పోటీపడ్డారు. అదేవిధంగా తాడ్వాయి మండలం సంతాయి పేట్ గ్రామ శివారులో ఉన్న భీమేశ్వర ఆలయాన్ని భక్తులు సందర్శించి మొక్కులు తీర్చుకున్నారు. పళ్ళను కొనుగోలు చేయడానికి భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చి పళ్ళను కొనుగోలు చేసి ఆదివారం రాత్రి పూట జాగారం నిర్వహించారు. శివాలయాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకు ఒడా గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు. అంతేకాకుండా ప్రధాన ఆలయాలను విద్యుత్ కాంతులతో ముస్తాబు చేశారు. విద్యుత్ అంతరాయం కలగకుండా అధికారులు అన్ని చర్యలు చేపట్టారు.

# అంగరంగ వైభవంగా బోధన్‌లో మహాశివరాత్రి వేడుకలు



## లక్షలాదిగా తరలివచ్చిన భక్తులు

## కళ్యాణం, నిశి పూజ ప్రత్యేక ఆకర్షణ

బోధన్, ఫిబ్రవరి 15 ( జనంసాక్షి ) : ఎంతో ప్రసిద్ధి చెందిన బోధన్ ఏక చక్ర శివాలయంలో మహాశివరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. తెల్లవారు జామునుండే భక్తులు తండోప తండాలుగా స్వామివారిని దర్శించేందుకు క్యూలైన్లో బారులు తీరారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి నాయకం రాములు, ఎండోమెంట్ అధికారులు భక్తుల సౌకర్యార్థం తాగునీటి వసతి, క్యూ లైన్ ల భారీ కేట్లను కేడ్లను ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే ఉపవాసం ఉన్న భక్తులకు కొయ్యాడ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మజ్జిగను అందించడం జరిగింది. రాత్రి నిర్వహించిన స్వామివారి కల్యాణోత్సవ వేడుకలు అర్ధరాత్రి దాటిన తర్వాత నిర్వహించిన నిశి పూజ ప్రతి ఒక్కరిని ఆకట్టుకోవడంతోపాటు భక్తులు పరవశించిపోయారు. అర్చకులు గణేష్ శర్మ, మహేష్ పాఠక్, శివకుమార్ లు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ సిబ్బంది సుధాకర్, చంద్రకళ, పుష్పలు ఆలయ ప్రాంగణంలో పనులను పర్యవేక్షించారు. బోధన్ ఎసిపి శ్రీనివాస్, పట్టణ సీఐ వెంకటనారాయణ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాశ్ రెడ్డి దంపతులు, పలువురు ప్రముఖులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి నాయకం రాములు భక్తులకు అందించిన సౌకర్యాలపై ప్రతీ ఒక్కరు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# శివ నామ స్మరనతో మారుమ్రోగిన శైవ క్షేత్రాలు

మంథని, (జనంసాక్షి) : ఒక శివుడికే కాకుండా దేవతలకు కూడా అత్యంత ప్రీతిపాత్రమైన దినము శివరాత్రి పర్వదినం. అందుకే శివరాత్రి పర్వదినాన ప్రముఖ శైవ క్షేత్రాలన్నీ శివ నామ స్మరనతో మారుమోగాయి. పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో ఎంతో ప్రాచుర్యం పొందిన శ్రీ ఓంకారేశ్వర, శ్రీ భిక్షేశ్వర, శ్రీ గౌతమేశ్వర, శ్రీ శిలేశ్వర – సిద్దేశ్వర స్వామి దేవాలయాల్లో ఆదివారం భక్తులతో కిటకిటలాడుతాయి. ఉదయం 4 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పవిత్ర గోదావరి నది తీరంలో భక్తులు పుణ్య స్నానాన్ని ఆచరించారు. భక్తులు శివారాధనలో లింగరూపంలో పూజిస్తారు. ప్రతి లింగంలోనూ శివుని జ్యోతి స్వరూపం వెలుగుతుంది. వీటిలో ద్వాదశ జ్యోతిర్లింగాలు ప్రధానమైనవి. మహాశివరాత్రి పర్వదినాన శివాలయాల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో శివుని దర్శించుకుంటారు. అభిషేకాలు, పూజలతో పరమశివుని ఆరాధించారు. దేశంలోని ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఈ విశిష్ట దినాన రోజంతా ప్రత్యేక పూజలు జరిపారు. రాత్రి కూడా దేవాలయాలు తెరిచే ఉంచారు . పూజలు, భజనలతో శివనామం మారుమోగాయి. ఈ పర్వదినాన లింగాష్టకం, శివ పంచాక్షరి జపించారు. దీపారాధన చేసి, భక్తిప్రపత్తులతో రుద్రాభిషేకం చేశారు. శివపార్వతుల కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. రోజంతా పరమేశ్వరుని ప్రార్థిస్తూ ఉపవాసం ఉండి రాత్రి జాగారం చేశారు. శివరాత్రి పర్వదినం రోజున ఉపవాసం ఉండడం, తెల్లవారే వరకు మెలుకువగా ఉండడం అంటే జాగారం చేసి శివునికి అత్యంత ప్రీతి పాత్రులు అయ్యారు.



# మహాశివరాత్రికి నిరంతర విద్యుత్ సరఫరా

## సూపరింటెండింగ్ ఇంజనీర్ వెల్లడి




కామారెడ్డి జిల్లా పరిధి ఫిబ్రవరి 15 (జనం సాక్షి)టి జీఎన్ పి డి సి ఎల్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కామారెడ్డి సర్కిల్ పరిధిలోని అన్ని శివాలయాలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించామని సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆర్. రవీందర్ తెలిపారు.విద్యుత్ పరంగా సర్కిల్ పరిధిలోని ఆలయాలకు ముమ్మర ఏర్పాట్లు చేసి ఎక్కడా అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని ఆయన పేర్కొన్నారు. ఆలయాలు మిరుమిట్లు గొలిపేలా విద్యుత్ వెలుగులతో ప్రకాశిస్తున్నాయని తెలిపారు. ముందస్తుగా లోడ్ అంచనాకు అనుగుణంగా ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యాన్ని పెంచడం, విద్యుత్ తీగలకు చెట్ల కొమ్మలు తగలకుండా కత్తిరించడం, లైన్ల మధ్య తగలకుండా స్పేసర్లు ఏర్పాటు చేయడం వంటి చర్యలు చేపట్టామని వివరించారు.అదనంగా, 24 గంటలు పర్యవేక్షణ ఉండేలా ప్రత్యేక సిబ్బందిని నియమించామని తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో అన్ని శివాలయాలను నేరుగా పర్యవేక్షిస్తూ, ఎప్పటికప్పుడు సిబ్బందికి సూచనలు అందిస్తున్నారని చెప్పారు.అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది కృషి మరియు నిబద్ధతతో మహాశివరాత్రి పర్వదినం విజయవంతంగా నిర్వహించగలిగామని సూపరింటెండింగ్ ఇంజనీర్ వెల్లడించారు.

# మానవ జీవితానికి సార్ధకత సేవా మార్గమే




కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15 (జనం సాక్షి)కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కేబీసీ రక్తనిధి కేంద్రంలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తన జన్మదినం సందర్భంగా 80 వ సారి రక్తదానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ 2007వ సంవత్సరంలో కామారెడ్డి రక్తదాతల సమూహాన్ని ఏర్పాటు చేసి నేడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి రక్తాన్ని అందజేయడం కోసం కృషి చేస్తున్నామని, ఇప్పటివరకు 25 వేల యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగిందని, తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఐదు వేలకు పైగా యూనిట్లను సేకరించి భారతదేశంలోనే తక్కువ సమయంలో ఎక్కువ యూనిట్ల రక్తాన్ని సేకరించిన సంస్థగా గుర్తింపు పొందడం జరిగిందని అన్నారు..మానవ జీవితానికి సార్ధకత సేవా మార్గమే అని ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు, మనం నిస్వార్థంగా చేసే సేవయే మనకు ఆ భగవత్ అనుగ్రహాన్ని మరింతగా దగ్గరకు చేస్తుందని యువత సామాజిక సేవలో భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్, కామారెడ్డి రక్తదాతల సమూహ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుట్ల అనిల్ కుమార్,జమీల్ హైమద్, డాక్టర్ వేద ప్రకాష్,పర్స వెంకటరమణ లు పాల్గొనడం జరిగింది.

# త్రిలింగ సంగమేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు



**బోయిన్ పల్లి ఫిబ్రవరి 15 (జనం సాక్షి)** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం విలాసాగర్ గ్రామంలోని త్రిలింగ సంగమేశ్వర స్వామి ఆలయం లో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తిశ్రద్ధలతో వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. పురోహితుల వేదమంత్రోచ్చారణల మధ్య అభిషేకాలు, రుద్రహోమాలు, బిల్వార్చనలు నిర్వహించగా ఆలయ ప్రాంగణం శివనామ స్మరణతో మారుమోగింది. గ్రామస్తులు, పరిసర ప్రాంతాల భక్తులు భారీ సంఖ్యలో హాజరై జాగరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ ఏనుగుల కనుకయ్య మాట్లాడుతూ, శివరాత్రి వంటి పర్వదినాలు గ్రామాల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించామని తెలిపారు. గ్రామ యువకులు స్వచ్ఛందంగా సేవలు అందించారు. మహాశివరాత్రి జాగరణ వేడుకలు ప్రారంభమయ్యాయి

## అడవి ప్రాంతంలో పెద్దపులి తిరుగుతున్నట్లు సమాచారం





**ముస్తాబాద్ ఫిబ్రవరి 15 జనం సాక్షి** ముస్తాబాద్ మండలం బదనకల్ గ్రామ సర్పంచ్ చిగురు నరేష్ మాట్లాడుతూ గత కొద్దిరోజులుగా ఫారెస్ట్ లో సంచరిస్తున్న పెద్దపులి. గుర్రాల గుంది పుట్టల పూర్ అటవీ ప్రాంతంలో పెద్దపులి తిరుగుతున్నట్లు సమాచారం బదనకల్ గ్రామం వైపు వచ్చే అవకాశం ఉందా అని ఎఫ్ బి ఓ. రమేష్ ముందస్తు జాగ్రత్త ఉండాలని గ్రామ ప్రజలకు తెలియజేయడం జరిగింది. పులికి సంబంధించిన ఆనవాళ్లు ఏవైనా మీ పొలాల వద్ద కనబడితే వెంటనే ఫారెస్ట్ ఆఫీసర్ కు సమాచారం అందించాలని రైతులను కోరారు గ్రామ సర్పంచ్ చిగురు నాగేష్ వెంటనే ఫోన్ నెంబర్ 8297813020 ఈ నెంబర్ కి అందించాలి

## మానవత్వం చాటుకున్న కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ ఆరెల్లి కిరణ్ గౌడ్



**మంథని, (జనంసాక్షి) :** వరంగల్ వెళ్లి మంథని కి వస్తున్న కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా పెద్దపల్లి జిల్లా ఇన్చార్జ్ కిరణ్ గౌడ్ వెంకటాపూర్ క్రాసింగ్ వద్ద గుర్తుతెలియని వ్యక్తులు డివైడర్ ను ఢీకొని గాయాలతో ఉండగా వెంటనే అటుగా వస్తున్న అంబులెన్స్ ఆపి మంథని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం పోలీస్ వారి సహకారంతో గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## పెద్ద కొడప్గల్‌లో ఘనంగా సేవాలాల్ జయంతి



**పెద్ద కొడప్గల్ ఫిబ్రవరి 15 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలో ఆదివారం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సేవాలాల్ మందిర నిర్మాణ స్థలం వద్ద జెండా ఆవిష్కరణ చేసి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. భక్తులకు మహా అన్నదాన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజలు పాల్గొన్నారు.

## బోధన్ శివాలయంలో సిపి ప్రత్యేక పూజలు

**బోధన్, ఫిబ్రవరి 15 ( జనంసాక్షి ) :** మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం నిజామాబాద్ జిల్లా సిపి పి సాయి చైతన్య బోధన్ ఏకచక్ర శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఆలయంలో బందోబస్తు ఏర్పాటును సైతం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి నాయకం రాములు, బోధన్ ఏసీపీ శ్రీనివాస్, ఎస్. హెచ్. ఓ వెంకట నారాయణ, ఎస్.ఐ లు భాస్కర చారీ, మనోజ్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మహాశివరాత్రి సందర్భంగా ఆలయాల్లో కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15 (జనం సాక్షి)**మద్దికుంట బుగ్గ లింగేశ్వర స్వామి ఆలయంలో రథోత్సవాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ భక్తుల సౌకర్యం, భద్రతే మా ప్రధాన లక్ష్యం అని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, అన్నారు .మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని మద్దికుంట గ్రామంలోని బుగ్గ లింగేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న ఉత్సవాలను జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, స్వయంగా సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, ప్రశాంత వాతావరణంలో స్వామివారిని దర్శించుకునేలా పోలీస్ శాఖ తరపున ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బుగ్గ రామేశ్వర లింగ ఆలయంలో నిర్వహిస్తున్న రథోత్సవాన్ని జిల్లా ఎస్పీ సంప్రదాయ బద్ధంగా గుమ్మడికాయ కొట్టి ప్రారంభించారు. రథోత్సవంలో పాల్గొన్న భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామివారిని దర్శించుకోవడం జరిగింది. భక్తుల సౌకర్యార్థం ఆలయ పరిసరాల్లో తగిన సంఖ్యలో పోలీసు సిబ్బందిని నియమించి, ట్రాఫిక్ నియంత్రణ, క్యూ లైన్ నిర్వహణ, భద్రతా చర్యలను సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రతి భక్తుడు సురక్షితంగా, ప్రశాంతంగా స్వామివారిని దర్శించుకోవడం పోలీస్ శాఖ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు. అలాగే, తాడువాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని సంతాయిపేట భీమేశ్వర ఆలయం వద్ద ఏర్పాటు చేసిన బందోబస్తును కూడా జిల్లా ఎస్పీ పరిశీలించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందికి అవసరమైన సూచనలు ఇచ్చి, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సేవలందించాలని ఆదేశించారు. విధుల్లో నిబద్ధతతో పనిచేస్తున్న పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. మహాశివరాత్రి సందర్భంగా జిల్లాలోని అన్ని ఆలయాల్లో భక్తులు సురక్షితంగా, ప్రశాంతంగా స్వామివారిని దర్శించుకునేలా జిల్లా పోలీస్ శాఖ అన్ని విధాలుగా చర్యలు తీసుకుంది. భక్తులు పోలీస్ శాఖకు సహకరించి, పరస్పర సామరస్యంతో ఉత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# సుందరగిరిలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

### పెద్ద ఎత్తున హాజరైన భక్తులు



**చిగురుమామిడి ఫిబ్రవరి15 (జనంసాక్షి):**మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని వివిధ గ్రామాల్లో మహాశివరాత్రి వేడుకలను నిర్వాకులు ఆదివారం వైభవంగా నిర్వహించారు .మండలంలోని సుందరగిరి గ్రామంలో ఎంతో ప్రాముఖ్యత కలిగిన పురాతన శివాలయంలో వేకువ జామునుంచే భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు శివుడికి రుద్రాభిషేకం ప్రత్యేక పూజలు చేస్తుండడంతో శివనామ స్మరణతో మారుమోగడంతో ఆధ్యాత్మిక శోభ సంతరించు కుంది .కళ్యాణంతోపాటు హోమం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,గ్రామ సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డి,ఆలయ చైర్మన్ బాకం ఆంజనేయులు,ఉపసర్పంచ్ మెడబోయిన రాజు ,తాజామాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్,బొజ్జ మల్లేష్,బాకం పెద్ద అంజయ్య, బాకం చిన్న అంజయ్య,కేంశెట్టి శంకర్,బాకం సంతోష్,పత్రి రాజు, సదానందం, శ్రీనివాస్, గందే వీరన్న పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### మార్కండేయ దేవాలయంలో ఘనంగా శివ కళ్యాణం

**గంభీరావుపేట ఫిబ్రవరి 15 (జనం సాక్షి);**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో స్థానిక మార్కండేయ దేవాలయంలో అంగరంగ వైభవంగా శివ కళ్యాణం శివ నామస్మరణతో జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు జంగం విద్యాసాగర్, గ్రామ పురోహితులు రాచర్ల పార్థ సారధిశర్మ రాజు పంతులు గ్రామ ప్రజలు గ్రామ సర్పంచ్ మల్లు గారి పద్మ వార్డు సభ్యులు దేవసాని కృష్ణ, పిట్ల శ్రీమతి పద్మశాలి సంఘ సభ్యులు భక్తులు పెద్ద మొత్తంలో శివ కళ్యాణం లో పాల్గొన్నారు గుడి ప్రాంగణమంతా శివనామస్పనలతో మార్మోగాయి, అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు



## శివరాత్రి ఉత్సవాలలో కల్వచర్ల శ్రీ సత్య సాయి భజన మండలి సేవలు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపెల్లి జిల్లా రామగిరి మండలం కలవచర్ల గ్రామంలోని పురాతన శ్రీ ఉమామహేశ్వర స్వామి శివాలయంలో వైభవంగా జరిగిన మహాశివరాత్రి ఉత్సవాలకు చుట్టుపక్కల గ్రామాల నుండి విచ్చేసిన భక్తజనులకు కల్వచర్ల శ్రీ సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో ఉచిత పాదరక్షల శిబిరం నిర్వహించి భద్రత సేవ మరియు క్యూలైన్లలో ఉన్న భక్తులకు గ్లాసులు ద్వారా నీటి పంపిణీ చేశారు. మొదట గ్రామ సర్పంచి శ్రీమతి రేండ్ల శారద శ్రీ సత్య సాయి ఫోటోకు పూలమాలతో ప్రార్థన చేసి టెంకాయ కొట్టి ప్రారంభించారు. కల్వచర్ల శ్రీ సత్య సాయి భజన మండలి కన్వీనర్ నూక రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 8ఇంక్లైన్ కాలనీసమితి కన్వీనర్ కే.శ్రీనివాస్, సభ్యులు పీ.మల్లయ్య, కే.కిష్టయ్య, లక్ష్మీనారాయణ, రాజయ్య, బూర్ల ఎల్లయ్య, కొండ సమ్మయ్య, భాస్కర్, తాటిపాముల శ్రీనివాస్, టీ.రాజ్యలక్ష్మి, పుష్పలత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరి సేవను గుర్తించిన ఆలయ కమిటీ చైర్మన్ రేండ్ల కుమారస్వామి, సర్పంచి రేండ్ల శారద, భక్తులు, గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మిత్రుని జ్ఞాపకార్థం

### మినీ వాటర్ ట్యాంక్ నిర్మించిన ఎస్ఎస్సి పూర్వ విద్యార్థులు

**ఎడపల్లి, ఫిబ్రవరి 15 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామ శివారులోని స్వయంభూ లింగేశ్వర ఆలయం వద్ద పదవ తరగతి 2000-2001 బ్యాచుకు చెందిన పూర్వ విద్యార్థులు మిత్రుడు ఉప్పు సుమన్ జ్ఞాపకార్థం మినీ వాటర్ ట్యాంక్ ను నిర్మించి ఆదివారం శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్వయంభూ లింగేశ్వర ఆలయం వ్యవస్థాపకులు ఉప్పు సురేష్, ఆకారం సాయిలు, కరుణాకర్, పోశెట్టి, చిక్కెల ఉప్పు రాజు, చిల్క ప్రవీణ్, పవన్ కుమార్, ఉప్పు స్వప్న,



# సీఎం రేవంత్‌తో కాంగ్రెస్ కార్పొరేటర్ల భేటీ



గోదావరిఖని, జనంసాక్షి :ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ తరఫున ఘన విజయం సాధించిన 50 మంది కార్పొరేటర్లతో ఆదివారం రామగుండం శాసనసభ్యులు రాజ్‌ఠాకూర్ హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు సాధించిన విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ గెలుపొందిన ప్రతి కార్పొరేటర్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ప్రజల విశ్వాసం..ఆశీర్వాదంతో వచ్చిన ఈ విజయం కాంగ్రెస్ పార్టీ పాలనపై ప్రజలకు ఉన్న నమ్మకానికి నిదర్శనమని సీఎం పేర్కొన్నారు.అలాగే, రాబోయే రోజుల్లో రామగుండం కార్పొరేషన్ పరిధిలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పరిశుభ్రత, తాగునీటి సమస్యలు, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కార్పొరేటర్లకు సీఎం సూచించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వేగంగా పరిష్కరించే విధంగా పని చేయాలని కోరారు.ఈ భేటీలో ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ రామగుండం ప్రజలు కాంగ్రెస్ పార్టీపై అపారమైన నమ్మకం ఉంచి విజయాన్ని అందించిన ప్రాంత ప్రజలందరికీ ధన్యవాదాలు చెబుతున్నానన్నారు.ఇది పార్టీకి మాత్రమే కాదు, ప్రజాసేవకు కూడా గొప్ప అవకాశం అని తెలిపారు. సీఎం మార్గదర్శకత్వంలో రామగుండం నగరాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అందరం కలిసి పనిచేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గెలుపొందిన కార్పొరేటర్లు, ముఖ్యకార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేశారు. ఇది రామగుండం నగర అభివృద్ధికి కొత్త దిశను చూపించే కీలక ఘట్టంగా నిలిచింది.

# రాజధానిలో రామగుండం రాజకీయాలు

**మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళికి పట్టం**

**రామగుండం మేయర్ పీఠాన్ని అధిష్టించనున్న స్వామి**

**సీఎం నివాసంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కార్పొరేటర్ల భేటీ**

**డిప్యూటీ మేయర్‌గా పాతపెల్లి ఎల్లయ్య**

**ఏర్పాట్లు చేస్తున్న కార్పొరేషన్ అధికారులు**





(జనంసాక్షి-గోదావరిఖని) రాజధానిలో రామగుండంలో రాజకీయాలు వేడెక్కాయి.రామగుండం నగర పాలక సంస్థ ఎన్నికల ఫలితాలు ఇటీవల వెలువడటంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 38 మంది అభ్యర్థులు విజయకేతనం ఎగరవేశారు.ఇదిలా ఉండగా బిఆర్ఎస్, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీల నుండి గెలిచిన అభ్యర్థులు కూడా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.కాగా, 38 మంది కాంగ్రెస్ కార్పొరేటర్లతో పాటు వివిధ పార్టీల నుంచి చేరిన 12 మంది కార్పొరేటర్లతో దాదాపు 50 మంది కార్పొరేటర్ల సంఖ్యా బలంతో మేయర్ పీఠానికి కావాల్సిన మెజారిటీ కంటే అధిక మెజారిటీతో తిరుగులేని ఆధిపత్యంతో కాంగ్రెస్ పార్టీ ధీమాగా ఉంది.ఎన్నికల ఫలితాల అనంతరం కొంతమంది రామగుండం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చేరగా మరి కొంతమంది రాష్ట్ర రాజధాని హైదరాబాదులో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇంకా బిఆర్ఎస్ పార్టీ నుండి గెలిచినా కార్పొరేటర్లు మరికొందరు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ప్రయత్నిస్తున్నట్లు ప్రచారం కొనసాగుతోంది. ఇదిలా ఉండగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచిన కార్పొరేటర్లతో పాటు వివిధ పార్టీల నుండి వచ్చి చేరిన కార్పొరేటర్లు అందరూ కలిసి హైదరాబాద్‌కు పయనమయ్యారు.ఒకటి రెండు ప్రైవేటు బస్సుల ద్వారా వీరందరూ రాష్ట్ర రాజధానికి తరలివెళ్లారు. కార్పొరేటర్లు వారి కుటుంబ సభ్యులతో పాటు ఈ బస్సులలో బయలుదేరారు. ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ఆధ్వర్యంలో గెలిచిన కార్పొరేటర్ లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఇదిలా ఉండగా, ఆదివారం ముఖ్యమంత్రి నివాసంలో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ ఆధ్వర్యంలో కార్పొరేటర్లందరు సీఎంతో భేటీ అయ్యారు .ఈ సందర్భంగా మేయర్ ఎన్నికపై చర్చ జరిగినట్టుగా తెలుస్తోంది. కాగా, కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయం మేరకు మేయర్ అభ్యర్థిని ప్రకటించే అవకాశాలున్నాయి.గలిచిన అభ్యర్థుల నుంచి ముగ్గురు పేర్లను కాంగ్రెస్ అధిష్టానానికి పంపించనున్నారు.మేయర్‌గా ఎవరిని నియమిస్తారన్న విషయంపై చర్చ జరుగుతోంది.మేయర్ అభ్యర్థి పేరును నిర్ణయించి సీల్డ్ కవర్ ద్వారా నేరుగా కలెక్టర్‌కు చేరవేసే అవకాశాలున్నాయి.కాగా మేయర్ పీఠం ఎవరిని వరిస్తుంది అన్నదానిపై ప్రజల ఎన్ఎస్‌యుఐ నుండి రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన మహంకాళి స్వామి తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్నారు.గతంలో రెండు ఎన్నికై సంచలనం సృష్టించారు.మూడు వివిధ డివిజన్లలో అభ్యర్థిగా పోటీ చేసిన మహంకాళి స్వామి గెలవడం గమనార్హం .ఎప్పుడూ కూడా కాంగ్రెస్ పార్టీని వీడని మహంకాళి స్వామి పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు కూడా పార్టీని అంటిపెట్టు కొనిఉండడం జరిగింది. రెండేళ్ల కిందట జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మక్కాన్‌సింగ్ గెలుపులో కూడా మహంకాళి పాత్ర ఎనలేనిది.దాంతో మహంకాళి స్వామికే మేయర్ పీఠం వరించే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్టు ప్రచారం కొనసాగుతోంది.కాగా,అత్యంత భారీ మెజారిటీతో గెలిచిన నెల కంటి రామ్ పేరు కూడా పరిశీలన ఉన్నట్టు ప్రచారం సాగుతోంది.దీనికి తోడు మరొక ఇద్దరు పేర్లను కూడా పరిశీలించే అవకాశం ఉండగా, ఒక మహిళకు కూడా అవకాశం ఇస్తున్నట్టుగా ఇక్కడ జోరుగా ప్రచారం జరుతోంది.ఫిబ్రవరి16న మేయర్‌ను ఎన్నుకోవడం కోసం మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.రాష్ట్రవ్యాప్తంగా మేయర్‌లను, చైర్మన్ లను సోమవారం 11 గంటలకు ఎన్నుకోవడం జరుగుతుందని అది ,కారులు తెలుపుతున్నారు.కాగా,కార్పొరేటర్‌లందరూ ఫిబ్రవరి 16న ఉదయం 11గంటలకు ముందు రామగుండం మున్సిపల్ కార్యాలయానికి నేరుగా చేరుకునే విధంగా ఎమ్మెల్యే ఏర్పాట్లు చేస్తున్నారు.మేయర్ అభ్యర్థి ఎవరనేది సీల్డ్ కవర్లో పంపించనున్నట్టు తెలుస్తోంది.రామగుండం మేయర్ పీఠాన్ని అధిష్టించేది ఎవరు అనేది ఫిబ్రవరి 16న తేలనుంది.ఇదిలా ఉండగా, డిప్యూటీ మేయర్ ఎవరిని వరిస్తోంది అన్నదానిమీద చర్చ జరుగుతోంది. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ తరుపున 57వ డివిజన్ కార్పొరేటర్‌గా గెలిచిన సీనియర్ కార్పొరేటర్ పాతపెల్లి ఎల్లయ్య పేరు ఎక్కువగా వినబడుతోంది. గతంలో టీడీపీ, బీఆర్ఎస్ పార్టీలో పనిచేసిన ఎల్లయ్య పలువురు ఎమ్మెల్యేలను గెలిపించడంలో కీలకపాత్ర పోషించారు.మారుతున్న రాజకీయ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరి మక్కాన్‌సింగ్‌ను ఎమ్మెల్యేగా గెలిపించడంలో ఎనలేని పాత్రను ఆయన పోషించారు .దాంతో 57వ డివిజన్ అభ్యర్థిగా ఎమ్మెల్యే ప్రకటించారు.ఇటీవల జరిగిన ఎన్నికలో ఆయన విజయం సాధించడంతో సీనియర్ నేతగా డిప్యూటీ మేయర్‌గా అవకాశం రానున్నట్టు ప్రచారం జరుగుతోంది.కాగా, మేయర్ పీఠం ఎస్సీ జనరల్‌కు రిజర్వు కావడంతో రామగుండంలో ముస్లీం మైనారిటీలకు ప్రాధాన్యత ఇచ్చినట్టయితే రెండవసారి కార్పొరేటర్‌గా గెలుపొందిన 54వ డివిజన్ కార్పొరేటర్ ఎం.డి.ముస్తాఫా పేరు వినవస్తోంది.కాగా గతంలో యైటింక్లయిన్‌కాలనీ చెందిన కార్పొరేటర్లకు డిప్యూటీ మేయర్ పదవీ ఇచ్చే ఆనవాయితీ ఉండగా, అదే విధానాన్ని కొనసాగించినట్టయితే 19వ డివిజన్ నుంచి కార్పొరేటర్‌గా గెలిచిన మారెల్లి సుశీల-రాజిరెడ్డికి డిప్యూటీ మేయర్ పదవీ ఇచ్చే అవకాశాలున్నాయి. అదే విధంగా రామగుండం ప్రాంతానికి చెందిన 30వ డివిజన్‌కు చెందిన కార్పొరేటర్ ఇసంపెల్లి అంజయ్యకు కూడా డిప్యూటీ మేయర్ పదవీ కట్టబెట్టే అవకాశాలున్నట్టు ప్రచారం జరుగుతోంది.

## మక్కాన్‌సింగ్ సతీమణి మనాలి-రాజ్‌ఠాకూర్

### బుగ్గ రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు



గోదావరిఖని, జనంసాక్షి : రామగుండం శాసనసభ్యులు మక్కన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సతీమణి మనాలి-రాజ్‌ఠాకూర్ శ్రీశ్రీశ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకంలో పాల్గొన్నారు.అనంతరం నిర్వహించిన అన్న ప్రసాదం (అన్నదానం) కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రామగుండం నియోజకవర్గ ప్రజలు అందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని పూజించారు.

## రాగినేడులో వైభవంగా మహాశివరాత్రి పర్వదిన వేడుకలు



గోదావరిఖని, జనంసాక్షి : పెద్దపల్లి జిల్లా రాగినేడు గ్రామంలోని శ్రీస్వయంభు నాగలింగేశ్వరస్వామి దేవస్థానంలో మహాశివరాత్రి ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి.ప్రధాన అర్చకులు రాజేశ్వరశర్మ ఆధ్వర్యంలో తెల్లవారుజామున మొదలుకొని శ్రీనాగలింగేశ్వర స్వామికి అభిషేకాలు జరిపించారు.ఆలయ నిర్మాణ కర్త తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వపు చైర్మన్ కోలేటి దామోదర్ దంపతులు, ఆయన సోదరులు కోలేటి శ్రీనివాస్ దంపతులు స్వామివారికి అభిషేక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు.మహాశివరాత్రి వేడుకల్లో ముక్కంటిని దర్శించుకోవడానికి రాగినేడు గ్రామ ప్రజలు. .చుట్టూ ఉన్న సుమారు 20 గ్రామాలకు చెందిన ప్రజలు తండోపతండాలుగా వేల సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాలయంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి.ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటి చైర్మన్ గుమ్మడి విజయ్, సర్పంచ్ సోమ కుమార్, దేవాలయ కమిటి చైర్మన్ పోతురాజుల భూమయ్య, స్థల దాత పోతురాజుల పలువురు గ్రామ నాయకులు, భక్తులు వేల సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా మహా శివరాత్రి వేడుకలు



జమ్మికుంట, ఫిబ్రవరి 15 (జనం సాక్షి): జమ్మికుంట లోని అన్నపూర్ణ విశాలాక్షి సమేత శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం బొమ్మలగుడిలో ఆదివారం మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి ఆ మహాదేవునికి రుద్రాభిషేకము, పంచామృతాలతో వేద మంత్రోచ్చారణల మధ్య అంగరంగ వైభవముగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ మండలేముల వేణుగోపాల శర్మ ఆధ్వర్యంలో ఘనంగా జరిపించారు. శివాలయమునకు వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్నపూర్ణ సేవా సమితి వారు,భవాని భజన మండలి వారు అన్ని సౌకర్యాలు కల్పించారు. అల్పా హారం,మహా అల్పాహారం అన్నపూర్ణ సేవా సమితి వారి ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహించారు.

## ప్లాస్టిక్ రహిత గ్రామంగ తీర్చిధిద్దడమే ధ్యేయంగా

### స్టీల్ ప్లేట్స్ గ్లాస్‌లు బహుకరుణ



కథలాపూర్, ఫిబ్రవరి 15(జనం సాక్షి)కథలాపూర్ మండలంలోని బొమ్మేన గ్రామంలోని ఆదివారం రోజున మహా శివరాత్రి పర్వదినన్ని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమానికి ధాసరిబిరా ంగో పాల్ పేపర్ ప్లేట్స్ లో తింటే చాలా అనారోగ్య సమస్యలు వస్తున్నాయి అని 500 స్టిల్ ప్లేట్స్ మరియు 100 స్టిల్ గ్లాసులు కానుకగా అందించినారు ఇకనుండి మన గ్రామంలో ఎవరి ఫంక్షన్ ఉన్న వాడుకోవచ్చు అనడంతో మా పాలక మండలి సభ్యులు మరియు వీడిసి పెద్దలు గ్రామప్రజలు అతనిని అభినందించారు.

# మహాశివరాత్రిని పురస్కరించుకొని.. ఆలయాలను సందర్శించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్..

గోదావరిఖని, జనంసాక్షి :
రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఆయన సతీమణి మనాలి ఠాకూర్ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని గోదావరిఖని జనగామలోని శ్రీ త్రిలింగరాజరాజేశ్వర స్వామి దేవస్థానం, పవర్ హౌస్ కాలనీ కాశి విశ్వేశ్వర ఆలయం,కోదండ రామలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే దంపతులకు వేదమంత్రాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే రాష్ట్ర ప్రజలందరికీ మహాశివరాత్రి శు భాకాంక్షలు తెలిపారు. పరమేశ్వరుని కృపతో ప్రజలందరూ సుఖశాంతులతో, ఐశ్వర్యంతో ఉండాలని ఆకాంక్షించారు. మహాశివరాత్రి మహోత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, భక్తులు, ఆలయ కమిటీ



సభ్యులు పాల్గొన్నారు.ప్రజల అభ్యున్నతి, ప్రాంతీయ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఈ సందర్భంగా తెలిపారు.

## క్యాథల్యాబ్ టెండర్లను రద్దు చేయాలి..

**- కార్మికులకు కాంట్రాక్టు వైద్యం వద్దు..- సింగరేణీయుల ప్రాణాలను ప్రైవేటు చేతిలో పెట్టొద్దు..- ఆరోగ్యం విషయంలో ఎల్-1 టెండర్లను తొలగించాలి..**
**- సింగరేణి సంస్థనే క్యాథల్యాబ్‌ను నిర్వహించాలి..- అర్హత..అనుభవం ఉన్న డాక్టర్లను నియమించాలి..- సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి..**

**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణి కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడేలా ఎల్-1 (లెస్ టెండర్ల) పేరిట గోదావరిఖని ఏరియా ఆస్పత్రిలో పీపీపీ (పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్) ప్రాతిపదికన నిర్వహించ తలపెట్టిన క్యాథల్యాబ్ కాంట్రాక్టు టెండర్లను వెంటనే రద్దు చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి డిమాండ్ చేశారు.ఉద్యోగుల ఆరోగ్యానికి సంబంధించిన కీలకమైన ప్రాజెక్టును లెస్ టెండర్లతో కార్పొరేట్ ఆస్పత్రులకు కేటాయించడమంటే కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడినట్లేనని ఆరోపించారు.బొగ్గు రవాణా,ఓబీ తవ్వకాలు,రోడ్లు, ఇతర నిర్మాణ పనుల్లో లెస్ టెండర్లు వేస్తున్న వారికి కంపెనీ పనులు అప్పగిస్తున్నా కార్మికుల వైద్య సేవలకు సంబంధించిన అంశంలో లెస్ టెండర్లను పరిగణలోకి తీసుకోవడం సరికాదన్నారు. ఈ విధానం కార్మికుల పట్ల సింగరేణి సంస్థ అవలంభిస్తున్న అనాలోచిత, దుర్మార్గమైన చర్య అని రాజా రెడ్డి తీవ్రంగా విమర్శించారు.

**ఎంత ఖర్చు అయినా సింగరేణి భరించాల్సిందే:**
ఏటా వేల కోట్ల లాభాలను ఆర్జిస్తున్న సింగరేణి సంస్థలో కీలక భాగస్వాములైన కార్మికులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో సింగరేణి వెనుకకు వెళ్లకూడదని, కార్మికుల కోసం ఎంత ఖర్చు అయినా భరించాల్సిందేనని రాజారెడ్డి డిమాండ్



చేశారు.తక్కువ రేటుకు టెండరు దాఖలు చేసిన ప్రైవేటు ఆస్పత్రులు కార్మిక కుటుంబాలకు నాణ్యమైన వైద్యం అందించలేవన్నారు.నాణ్యమైన వైద్య సేవలు అందించడం తక్కువ రేటుకు టెండరు వేసిన ఆ ఆస్పత్రులతో సాధ్యం కాదన్నారు. కార్మికులు, ఉద్యోగులు, అధికారుల ప్రాణాలకు సంబంధించిన కీలకమైన ఈ వ్యవహారాన్ని స్వయంగా సింగరేణి సంస్థనే నిర్వహించాలని డిమాండ్ చేశారు.పూర్తి స్థాయి వైద్యులు, ఇతర సిబ్బందిని నియమించుకొని సంస్థ ఉద్యోగులకు వైద్యం అందించే శక్తి ఉన్నా కంపెనీ కాంట్రాక్టు ప్రాతిపాదికన పనులు అప్పగించి కార్మికుల ప్రాణాలకు భరోసా లేకుండా చేయొద్దన్నారు. గోదావరిఖని ఏరియా ఆస్పత్రిలో ఉన్న సౌకర్యాలన్నింటినీ ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే బదులు వాటిని సింగరేణి సద్వినియోగం చేసుకొని ఎంత డబ్బులు ఖర్చు అయినా కార్మికులకు స్వయంగా కార్డియాలజీ సేవలందించాలన్నారు. దేశంలోని పెద్ద కంపెనీల్లో ఒకటిగా పేరున్న సంస్థ నాణ్యమైన వైద్య సేవలను నిర్వహించలేకపోతే ప్రైవేటు సంస్థలు ఎలా అందించగలవని ప్రశ్నించారు.




## గిరిజన ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్287 జయంతి

**గంభీరావుపేట ఫిబ్రవరి 15 (జనంసాక్షి):**
బంజారాల ఆరాధ్య గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని తండవాసులు జరుపుకుంటూ, జగదాంబ తండా లో భోగ్ ఇచ్చి, దమ్మనపేట, ముస్తఫా నగర్, గంభీరావుపేట వరకు తెల్ల జెండాలతో బైక్ ర్యాలీగా వెళ్లి తిరిగి భోజన కార్యక్రమాలు చేశారు. అలాగే సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారాల కోసం చేసినటువంటి కృషిని గుర్తుతెచ్చుకుంటూ వారి యొక్క జయంతిని ప్రతి సంవత్సరం ప్రతి గిరిజన బిడ్డ ఒక పండగలాగా జరుపుకుంటూ కలసికట్టుగా నృత్యాలు చేశారు.
సంత్ సేవాలాల్ మహారాజ్ ఏక్ జాత్, ఏక్ వాత్ , ఏక్ సాత్ అని చెప్పిన సేవలాల్ మహారాజ్ బంజారాలపై ఎంతో ప్రభావం చూపింది.ఆ కాలంలో బ్రిటిష్ వారితో అలాగే నైజాం నవాబులతో ఎంతో విరోచితంగా పోరాటం చేసినటువంటి సేవలాల్ మహారాజ్ ఆరాధ్య గురువుగా సామాజిక సేవకర్తగా గుర్తింపు తెచ్చుకున్నారు. సంచరాలుగా జీవిస్తున్న బంజారాలను స్థిర నివాసం ఏర్పాటు కోసం. ఎంతో కృషి చేశారుకాబట్టి సేవాలాల్ జయంతిని ప్రతి సంవత్సరం ఆనవాయితిగా జరుపుకుంటారు .ఈ కార్యక్రమానికి జగదంబ తండా ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు అజ్మీర సాయి చరణ్ నాయక్, అజ్మీర సురేందర్ నాయక్, భూక్యా సురేంద్రనాయక్, బానోత్ రాజేందర్ నాయక్, అజ్మీరా విగ్నేష్ నాయక్, భూక్యా విట్టల్ నాయక్, అజ్మీరా దేవేందర్ నాయక్, మూడు సాయి నాయక్ లు నిర్వహించారు.

## కమాన్ పూర్ లో కన్నుల పండుగగా శివపార్వతుల కల్యాణం

మంథని, (జనంసాక్షి) :
మహా శివరాత్రి పర్వదినాన్ని ఆదివారం రాత్రి పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో శివపార్వతుల కళ్యాణాన్ని కన్నుల పండుగ నిర్వహించారు.



ఆలయ అర్చకులు గడియారం సత్యనారాయణ, వారి కుమారులు గడియారం మనోజ్ శర్మ వేద మంత్ర ఉత్సవాలు, ప్రత్యేక పూజల మధ్య శివపార్వతుల కళ్యాణాన్ని భక్తి శ్రద్దల మధ్య అశేష భక్తజన వాహిని సమక్షంలో ఘనంగా నిర్వహించారు. అలాగే భక్తులు చంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో భక్తులు మహిళలు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఘనంగా శివకళ్యాణ, వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహొత్సవాలు

### -భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

**యైటింక్లయిన్ కాలని ఫిబ్రవరి 15 (జనంసాక్షి) :**
పారిశ్రామిక ప్రాంతంలోని శ్రీ విశ్వకర్మ శివాలయములో, శ్రీ మల్లికార్జున ఆలయంలో, శ్రీ వెంకటేశ్వర ఆలయం, శ్రీ భక్తాంజనేయస్వామి ఆలయంలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయాల్లో శివలింగాలకు పాలతో అభిషేకాలు నిర్వహించారు. విశ్వకర్మ ఆలయంలో అర్చకులు పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం గోవిందమాంబ సమేత మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, శివ కళ్యాణ మహొత్సవంలో పాల్గొన్నారు.. మహాశివరాత్రిని ఉదయము నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు, వేద పండితులు ఆచార్యులు మారుపాక శ్రీనివాసా చార్యులు ఆధ్వర్యంలో పుణ్యాహవచనం గణపతి పూజ నవగ్రహపూజ, మూలవిరాట్టులకు అభిషేకం, రక్షధారణ అఖండ ప్రతిష్ట ఉత్సవమూర్తులకు విశేష పూజలు బ్రహ్మ కలశ పూజ అంకురార్పణ అగ్ని ప్రతిష్ట హొమము ఘనంగా నిర్వహించారు మొదట విశ్వకర్మ పథకం ఆవిష్కరణ సంఘ కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో జరిగింది. మద్యాహ్నం శ్రీ శివ కళ్యాణం, వీరబ్రహ్మేంద్రస్వాముల





కళ్యామహొత్సం వేదిపండి తులు ఆలయం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఆనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి వారిని దర్శించుకు న్నారు. ఈ కార్యక్రమంలో శివాలయ అధ్యక్షులు నాగుమల్యాల రాజమౌళి ఆచార్యులు, ప్రధాన కార్యదర్శి బొజ్జ వెంకటస్వామి ఆచార్యులు, కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే మహాశివరాత్రి సందర్భంగా పట్టణము లోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. న్యూమారేడుపాకలోని నాగుల మల్లికార్జున స్వామి, భక్తాంజనేయస్వామి, ఆర్ఎఫ్‌సీఐఎల్ ఆలయాల్లో వేలాధి మంది భక్తులు స్వామి వారి దర్శనానికి బారులు తీరు స్వామివారిని దర్శించుకున్నారు.

## మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఫుట్‌బాల్ టోర్నమెంట్

**యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 15 (జనంసాక్షి)**
పట్టణములో మహాశివ రాత్రిని పురస్కరించుకుని 8వ కాలని ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫుట్‌బాల్ పోటీలను నిర్వహించారు.



ఆదివారం స్థానిక ఏపీజే అబ్దుల్ కలాం క్రీడామైదానంలో జరిగిన పోటీలను రవీందర్ రెడ్డి, నర్సింహారెడ్డి, ఓరం సురేష్, మోహన్‌లు క్రీడాకారులను పరిచయం చేసుకుని ఈ పోటీలను ప్రారంభించారు. ఇందులో 16టీంలు పాల్గొన్నట్లు నిర్వహకులు తెలిపారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయసున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సునిల్ పృద్వీ, పీఈటీ సత్యం, క్రీడాకారులు పాల్గొన్నారు.

